క్లుప్తంగా

అభివృద్ధిని చాటిచెప్పండి



పలమనేరు మున్సిపల్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పార్టీ పరిస్థితులపై స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ గురువారం పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. నాలుగున్నరేళ్ల కాలంలో మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చాటిచెప్పాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ విజయమే లక్ష్యంగా నేతలు కృషి చేయాలన్నారు. సమీక్షలో కౌన్సిలర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

భరత్‌కు అండగా నిలవండి



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సతీమణి

శాంతిపురం: నిత్యం అందుబాటులో ఉంటూ, కుప్పంప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్న ఎమ్మెల్సీ భరత్‌కు అండగా నిలిచి ఆదరించాలని ఆయన సతీమణి దుర్గ కోరారు. రాళ్లబూదుగూరులో ఆమె ఇంటింటికీ వెళ్లి మాట్లాడారు. దీపావళి పురస్కరించుకుని మహిళలకు చీరలను అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో కుప్పం ప్రాంతం అభివృద్ధికి భరత్ కృషి చేస్తున్నారని వివరించారు. జెడ్పీటీసీ శ్రీనివాసులు, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు నాగమ్మ, నాగభూషణమ్మ, మండల కో–ఆప్షన్ సభ్యుడు నిసార్, స్థానిక సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ రమేష్, నాయకులు రఘుపతి, సూరిబాబు, నయాజ్, సుబ్బరాయులు, అరుణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

సోమల: స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం వైస్ ఎంపీపీ ప్రభాకర, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్ తనిఖీ చేశారు. పిల్లలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని, పిల్లల హాజరు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా నియోజకవర్గ కో–కన్వీనర్ షేక్ బాషా, ముబారక్, ఆటోప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో న్యాయ సేవా దినోత్సవం

పలమనేరు: పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌లో న్యాయ సేవా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అడిషనల్ పీపీ రంజింత్‌షా హాజరై మాట్లాడారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టాన్ని అమలు చేసిన రోజున ఈ దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆర్థిక సాయం

రామకుప్పం: మండలంలోని సింగసముద్రం పంచాయతీకి చెందిన సాలమ్మ, పచ్చార్లమాకులపల్లెకు చెందిన రామప్ప గురువారం మృతి చెందారు. ఇది తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు.

వడ్డిపల్లెలో..

కుప్పం: స్థానిక 7వ వార్డు వడ్డిపల్లెలో అనారోగ్యంతో మృతి చెందిన ప్రమీలమ్మ కుటుంబానికి ఎమ్మెల్సీ భరత్ సూచనల మేరకు గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు రూ.10వేలను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, వైస్ చైర్మన్ మునుస్వామి, కౌన్సిలర్ నాగరాజు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు

కుప్పం: మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంజూరు చేసిన రూ.66 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు విడుదల చేశారని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వార్డుల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధిత కాంట్రాక్టర్ల ఖాతాకు నిధులు జమ చేసినట్టు చెప్పారు. కౌన్సిలర్లు, కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

రూ.35.60 కోట్లతో అభివృద్ధి



రొంపిచెర్ల: రొంపిచెర్ల–1 గ్రామ సచివాలయ పరిధిలో ప్రభుత్వం అభివృద్ధి పనులకు రూ.35.60 కోట్లను వ్యయం చేసిందని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం రొంపిచెర్లలో 'ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే..?' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ, సీఎం జగన్ చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లోనూ తమ పార్టీని ప్రజలు ఓట్లతో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గ్రామ సచివాలయంలో అభివృద్ధి సమాచార బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రవికుమార్, ఎంపీడీఓ రాజేంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, పార్టీ నాయకులు విజయశేఖర్, కరీముల్లా, కోట వెంకటరమణ, నాగిరెడ్డి, లక్ష్మయ్య, చిన్న నాగరాజ, వలంటీర్లు పాల్గొన్నారు.

కుప్పం గెలుపే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్



హాజరైన బూత్ కమిటీ సభ్యులు

- చంద్రబాబును ఓడించి సీఎంకు గెలుపు కానుక ఇద్దాం
- బూత్ కమిటీల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ పిలుపు

రామకుప్పం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పంలో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు పనిచేయాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పిలుపునిచ్చారు. మండలంలోని విజలాపురంలో గురువారం ఓ కళ్యాణ మండపంలో రామకుప్పం, శాంతిపురం మండలాలకు చెందిన బూత్ కమిటీలకు సమావేశం నిర్వహించారు. భరత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధిని గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులు ప్రజలకు చాటి చెప్పాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పిదాలు ఉన్నట్టు గుర్తిస్తే బీఎల్‌ఓల దృష్టికి తీసుకెళ్లి సరిజేయాలన్నారు. పోలింగ్ సమయంలో బూత్ కమిటీలే కీలకమన్నారు. ఈపర్యాయం కుప్పంలో చంద్రబాబునాయుడును ఓడించి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి గెలుపును కానుకగా ఇవ్వాలన్నారు. దీనికి ప్రతి కార్యకర్త, నాయకుడు ఇప్పటి నుంచే కష్టపడి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కుప్పం మున్సిపాలిటీ పరిశీలకుడు నరేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కుప్పంలో ప్రణాళికాబద్ధంగా ప్రత్యర్థి టీడీపీని ఎదుర్కోవాలన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ గాలి జోరుగా ఉందని, కుప్పంలోనూ పార్టీ గెలుపు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుప్పం నియోజకవర్గ పరిశీలకుడు, బైరెడ్డిపల్లె ఎంపీపీ రెడ్డెప్ప మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో బూత్ కమిటీ సభ్యులు గ్రామీణ ఓటర్ల జాబితాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రామకుప్పం, శాంతిపురం మండలాల పార్టీ కన్వీనర్లు విజలాపురం బాబురెడ్డి, బుల్లెట్ దండపాణి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, శాంతిపురం జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ కన్వీనర్లు, ఏజెంట్లు,సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లె పంచాయతీలో గురువారం ఎమ్మెల్సీ భరత్ 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. బగళనత్తం, నెర్నిల్లి గ్రామాల్లో స్థానిక నేతలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సీఎం అమలు చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మరోసారి సీఎంగా ఆయనకు అవకాశం ఇవ్వాలని కోరారు. బందార్లపల్లె సచివాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ మంకన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, సర్పంచ్ రాజగోపాల్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆరేళ్ల జయప్ప, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు కుందనందనరెడ్డి, సురేంద్రరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి,కేశవరెడ్డి, శ్రీవర్ధన్, లవకుమార్, కాంతమ్మ పాల్గొన్నారు.

చిన్నారిదొడ్డిలో ఎమ్మెల్సీ పల్లెనిద్ర

శాంతిపురం: 'మళ్లీ జగనన్నే ఎందుకు సీఎం కావాలంటే' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ భరత్ గురువారం చిన్నారిదొడ్డి పంచాయతీలో పర్యటించారు. ఎస్.గొల్లపల్లెలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాత్రి చిన్నారిదొడ్డిలో ప్రజలు, పార్టీ శ్రేణులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలపై చర్చించి, వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అక్కడే గ్రామస్తులతో కలిసి పల్లెనిద్ర చేశారు.

ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాన్పులు చేసుకోవాలి



గర్భవతులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

రొంపిచెర్ల: గర్భవతులు ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాన్పులు చేసుకోవాలని రొంపిచెర్ల పీహెచ్‌సీ వైద్యులు దినేష్ కుమార్ నాయక్, రిజ్వాన్ కోరారు. ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భవతులకు గుండె, బీపీ, షుగర్, ఉదర, యూరిన్, రక్త పరీక్షలు చేశారు. వారు మాట్లాడుతూ మహిళలు, గర్భం దాల్చిన నాటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. రక్తహీనత సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఎండు ద్రాక్ష, ఖర్జూరం, బాదం, బెల్లంతో తయారు చేసిన వేరుశనగ వుండలు, మొలకెత్తిన విత్తనాలు, చిరు ధాన్యాలు తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు. దీని వలన శిశువులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం పోషకాహారాన్ని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ పంకజ, ఎంఎల్‌హెచ్‌పీ గీతశ్రీ, భారతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీల రిమార్కులు యాప్‌లో అప్‌లోడ్



బొమ్మయ్యగారిపల్లె గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న డీఎల్‌డీఓ

రొంపిచెర్ల: గ్రామ సచివాలయలలో పని చేస్తున్న మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీలలో గుర్తించిన రిమార్కులను యాప్‌లలో నమోదు చేయాలని డివిజినల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రవికుమార్ ఆదేశించారు. గురువారం మండలంలోని బండకిందపల్లె, బొమ్మయ్యగారిపల్లె, రొంపిచెర్ల–2 గ్రామ సచివాలయాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. మహిళా పోలీసులు అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలో ఉండే లోపాలను విధిగా యాప్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్లు పాఠశాలలో ప్రభుత్వ విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లు పని చేస్తున్నాయా, లేదా? తెలుసుకుని వాటి మీద నివేదికలను ఇవ్వాలన్నారు. ఇచ్చే రిమార్కుల ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, కార్యదర్శులు హరిబాబు, నాగరాజ, రవిచంద్రబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి విజయ్‌చంద్ర

బైరెడ్డిపల్లె: గర్భిణులు తప్పనిసరిగా వైద్యాధికారుల సలహాలను పాటించాలని బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ్‌చంద్ర కోరారు. మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని, ఆహారంలో మంచి పోషకాలు ఉన్న వాటిని ఎక్కువగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లోనే కాన్పులు చేసుకోవాలన్నారు. 108,104 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫ్యామిలీ వైద్యాధికారిణి శాలిని, మహతి ఫౌండేషన్ నిర్వాహకురాలు శాంతమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

11న విశ్వరూప మహాసభ

రొంపిచెర్ల: ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు మాదిగలు పెద్దసంఖ్యలో తరలి రావాలని మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు ఓబులేసు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాసభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సభకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మాదిగలకు అనుకూలంగా ఆయన ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. దళిత సంఘ నాయకులు రఘునాథ్, హరిప్రసాద్, రమణ, ఆటో రాము, లక్ష్మయ్య, నాగరాజ, రవి, దొరస్వామి పాల్గొన్నారు.

తల్లీ! మేలు చేసుంటేనే ఓటేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- మీ ఓట్లతోనే జగనన్న ప్రజలకు ఎంతో మేలు చేశారు
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



నాయకులతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: అక్కచెల్లెమ్మలు, తల్లులూ!.. నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వల్ల మీకు, ప్రజలకు ఎంతో మేలు కలిగిందని భావిస్తే వచ్చే ఎన్నికల్లో తిరిగి తమ పార్టీకే పట్టం కట్టాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ విజ్ఞప్తి చేశారు. మండలంలోని టి.వడ్డూరు సచివాలయ పరిధిలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. తొలుత గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రస్తుతం ప్రతి పంచాయతీలో కనిపిస్తున్న ఆర్‌బీకేలు, సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు, పాలకేంద్రాలు నాటి టీడీపీ పాలనలో లేవని, ఇది అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. ఇళ్ల ముంగిటకే పింఛన్లను అందిస్తున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు. అలాగే నాడు–నేడుతో ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా తీర్చి దిద్ది, పిల్లల ఉజ్వల భవితకు బాటలు వేశారన్నారు. కేవలం ఈ పంచాయతీలో మాత్రమే అమ్మ ఒడి పథకం కింద రూ.1.74 కోట్లు, విద్యాదీవెనలో రూ.35.59 లక్షలు, రైతుభరోసాకు రూ.1.76 కోట్లు, సామాజిక పింఛన్లకు రూ.4 కోట్లను తమ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. తాను ఎమ్మెల్యేగా టి.వడ్డూరుకు 20 సార్లు వచ్చానని, గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్నవారు కేవలం ఓట్ల కోసం మాత్రమే వచ్చారనేది ప్రజలు గుర్తెరగాలన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పుకునే మాజీ మంత్రి గతంలో సమస్యలను పరిష్కరించి ఉంటే మళ్లీ గ్రామాల్లో సమస్యలు ఎందుకున్నట్లని సూటిగా ప్రశ్నించారు. అనంతరం సామూహిక భోజనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు రాజారెడ్డి, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, పట్టణ కౌన్సిలర్లు మండీ సుధా, నాగరాజు, సర్పంచులు మునస్వామి, జగన్‌మోహన్‌రెడ్డి, తిరుమలేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల దీవెనలే కొండంత అండ

పెద్దపంజాణి: ప్రజలకు అన్నింటా మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజల దీవెనలే కొండంత అండ అని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. గురువారం పెద్దపంజాణి సచివాలయ పరిధిలోని గ్రామాలలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. తొలుత పార్టీ శ్రేణులతో కలసి పెద్దపంజాణిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లో చేకూరిన లబ్ధి, ప్రభుత్వం అమలు చేసిన పథకాల వివరాలను పొందుపరచిన బోర్డును సచివాలయం వద్ద ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనలో తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. నాలుగున్నరేళ్లలో మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా చెప్పిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. చంద్రబాబుకు ఐదేళ్లు అవకాశం ఇస్తే ప్రజలకు ఏం చేశాడో చెప్పుకునేందుకు ఒక్క పథకమైనా ఉందా? అని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. అనంతరం మండల నాయకులతో కలసి గ్రామంలో బస చేశారు. ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, ఆంజమ్మ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శంకరప్ప, ఏఎంసీ డైరెక్టర్లు సురేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' బోర్డు ఆవిష్కరణ



బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

శాంతిపురం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో కెనమాకులపల్లె–1 సచివాలయ పరిధిలో చేసిన అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలతో ఉన్న 'మా నమ్మకం నువ్వే జగనన్న' బోర్డును గురువారం స్థానిక సచివాలయంలో ఆవిష్కరించారు. సంక్షేమ పథకాలతో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ13,94,39,784, పరోక్షంగా మరో 4,06,24,793 కలిపి మొత్తం రూ 18,00,64,577 లబ్ధిదారులకు అందినట్టు పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ 3,10,87,919 వ్యయం చేసినట్టు పనుల వారీ వివరాలను బోర్డులో వెల్లడించారు. బోర్డు ఆవిష్కరణలో ఎంపీడీఓ హేమమాలిని, సర్పంచ్ ఏవీ జయరాం, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేద్దాం



పుంగనూరు : సింగిరిగుంటలో జగనన్న డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి



చౌడేపల్లెలో..



పులిచెర్ల : బుక్‌లెట్ అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు



బైరెడ్డిపల్లె: మాట్లాడుతున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప



సోమల : పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ మండల కన్వీనర్ గంగాధరం,రాశెట్టి మధు



సదుం : జెండా ఆవిష్కరణలో నాయకులు

పుంగనూరు: వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం దేశంలోనే సంచలనం సృష్టిస్తోందని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి మండలంలోని సింగిరిగుంటలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆంజప్ప, పార్టీ మండల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ కూడలిలో పార్టీ జెండా, మా నమ్మకం నువ్వే జగన్ డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. నవరత్నాల పథకాల ద్వారా ఇప్పటి వరకు సింగిరిగుంట ఎంపీటీసీ పరిధిలో రూ.28.63 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని రెండవసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. అక్కడే రాత్రి బస చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, లక్ష్మీనారాయణ, నాగభూషణం, మోహన్ రెడ్డి, ఆంటోని, కృష్ణారెడ్డి, ఆనంద పాల్గొన్నారు.

చౌడేపల్లె: ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వ పాలనలో వారికి చేకూరిన లబ్ధి, గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు అన్నారు. గురువారం చౌడేపల్లె–1 సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే? కార్యక్రమాన్ని ఎంపీపీ రామమూర్తి, సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ పార్టీ ముఖ్యనేతలతో కలిసి నిర్వహించారు. చౌడేపల్లె –1 సచివాలయ పరిధిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమాచారంతో ఉన్న బోర్డు,,మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ ముఖ్యనేతలు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు నాగరాజ, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, బోయకొండ పాలక మండలి సభ్యుడు పవన్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సోమల: స్థానిక సచివాలయం–1 పరిధిలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగాధరం రాయల్, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం' నిర్వహించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావుమాట్లాడారు. ఇప్పటి వరకు ఈ సచివాలయ పరిధిలో డీబీటీ కింద రూ.17.19 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.24.22 కోట్లు ప్రజలు లబ్ధి పొందారన్నారు..ప్రజలకు ఇంత మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించి వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు సావిత్రమ్మ, ఉప సర్పంచ్ వసంతమ్మ, పార్టీ జిల్లా కార్యదర్శి శీలం భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, సీనియర్ నేతలు వీ.రమణ సాంబయ్య, వేములహరినాథ్, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సదుం: అందరూ కలసికట్టుగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..?' కార్యక్రమం నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగురవేశారు. ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, ఎంపీటీసీ ఆనంద, నాయకులు రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సయ్యద్‌బాషా, రమేష్‌రెడ్డి, శివారెడ్డి, ఖాజాపీర్, ఇందాద్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు చాటిచెప్పాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ పిలుపునిచ్చారు. గురువారం పులిచెర్ల సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ, జెడ్పీటీసీతోపాటు పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ముర్వత్‌బాషా మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజలకు జగనన్న మరింత చేరవయ్యారన్నారు. పథకాలన్నీ తిరిగి కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి రావాలన్నారు. అనంతరం బుక్‌లెట్లు అందజేశారు. జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, సర్పంచ్ రాణెమ్మ, గోవిందరెడ్డి, ప్రభాకర్, ఆనంద పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: స్థానిక సచివాలయం–1 వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే'(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప మాట్లాడారు. సచివాలయం–1 పరిధిలో పథకాల రూపేణా ప్రజలకు సుమారు రూ.30 కోట్లకు పైగా లబ్ధి చేరిందన్నారు. గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ప్రభుత్వం పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీలు రూప, నారాయణస్వామి, ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, సర్పంచులు, ఎంపీటీసీలు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లు.. పరిష్కార వేదికలు



మాట్లాడుతున్న వాసుదేవరావు

పుంగనూరు: లోక్ అదాలత్‌లను పరిష్కార వేదికలుగా మార్చుకుని ప్రజలు తమ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు కోరారు. గురువారం న్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకుని కోర్టు ఆవరణలో ప్రజలకు అవగాహన సదస్సును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సింధుతో కలసి నిర్వహించారు. వాసుదేవరావు మాట్లాడుతూ, కక్షిదారులు రాజీధోరణిలో కేసులు పరిష్కరించుకోవడం మంచిదన్నారు. దీనివలన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్‌లో రాజీకి అనువైన కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గల్లా శివశంకర్ నాయుడు, న్యాయవాదులు వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలి

విద్యార్థినులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సింధు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఆమె అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.న్యాయవాదులు ఆనంద కుమార్, వీరమోహన్‌రెడ్డి, మహమ్మద్ నూరి, ప్రిన్సిపల్ గాయత్రి పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

కుప్పం: కుప్పం ఆర్టీసీ డిపో పరిధిలోని సమస్యల పరిష్కారానికి ప్రతి నెల 10వ తేదీ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పెంచులయ్య తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రయాణికులు సమస్యలను 9959225681 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.